మార్కాపురం రైల్వేస్టేషన్‌లో అధికారులకు సూచనలిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ మాల్యా

శావల్యాపురం - నంద్యాల

డబుల్ లైన్ త్వరలో పూర్తి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా శావల్యాపురం నుంచి నంద్యాల రైల్వేస్టేషన్ వరకు జరుగుతున్న డబుల్ రైల్వే నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గజానన్ మాల్యా అన్నారు. సోమవారం ఆయన మార్కాపురం రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనాతో దేశవ్యాప్తంగా ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు చాలా వరకు తగ్గాయని, ప్రస్తుతం కీలకమైన రైళ్లు మాత్రమే తిరుగుతున్నట్లు చెప్పారు. వైరస్ తగ్గుముఖం పట్టిన వెంటనే మిగతా రైళ్లను పట్టాలెక్కిస్తామన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పలువురు ప్రజా సంఘాల నాయకులు, డీఆర్‌యూసీసీ సభ్యుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో పీసీఎంఎం ధనుంజయ్, డీఆర్‌ఎం మోహన్ రాజా, సీనియర్ డీఎంఎం రాంబాబు, సీనియర్ డీసీఎం నరేంద్ర వర్మ పలువురు అధికారులు పాల్గొన్నారు.